విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

మంగళవారం 16 సెప్టెంబరు, 2025 | 4 పేజీలు

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

కావలి ఆర్టీవో మురళీధర్

విశాలాంధ్ర-కావలి: ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కావలి రవాణా శాఖ అధికారి మురళీధర్ పేర్కొన్నారు. నూతన కావలి రవాణా అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా కావలి రవాణా అధికారి మురళీధర్ మాట్లాడుతూ కావలి రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ మంజూరులో మధ్య వత్తులును నమ్మకుండా ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకుని అధికారికంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చని ఆయన అన్నారు. ప్రభుత్వ చేపట్టిన దిశా నిర్దేశను అమలు చేయుటకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజలు సమస్యలు ఎదురైతే నేరుగా తన వద్దకు రావచ్చు అని ఆయన తెలిపారు.

రైతాంగాన్ని మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలో రైతాంగాన్ని మోసం చేస్తున్నారని రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఒక పుట్టికి 19 720 గా ఉన్నది అయితే మన మిల్లర్లు వ్యాపారస్తులు దళ్లార్లు కలిసి 4వేల రూపాయలు తగ్గించి అంటే 15000 కి కొనుగోలు చేస్తున్నారు అదనంగా నెమ్ము పేరుతో 50 కేజీలు తీసుకుంటున్నారు దీనిపై అనేకసార్లు జిల్లా అధికారులను ఎమ్మెల్యేలను కలిసి మద్దతు ధర ఇచ్చేటట్టు చర్యలు తీసుకోవాల్సిందిగా అన్ని రైతు సంఘాలు ఆధ్వర్యంలో అర్జీలు ఇవ్వడం జరిగింది . ఈరోజుకి కూడా స్పందన లేదు.రైతుల వద్ద కొనుగోలు చేసినటువంటి బ్రోకర్లు అదే ధాన్యాన్ని 19 నుంచి 20వేల రూపాయలు వరకు అమ్ముకుంటున్నారు. రైతులకు మాత్రం ఎటువంటి లాభం లేకుండా పోతున్నది. పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులను కలిసిన ఎటువంటి ప్రయోజనం లేదు దీనివల్ల రైతులు తమకు పండిన పంటకు కనీసం గిట్టుబాటు కూడా లేకపోవడంతో చాలా బాధాకరంగా ఉందని కావున ఇప్పటికైనా జిల్లా అధికారులు తక్షణం ఈ విషయంపై తగు చర్యలు తీసుకొని రైతులకు తగిన న్యాయం చేసే విధంగా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రైతులను మోసం చేస్తున్న మిల్లర్లపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు షాన్వాస్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రౌడియిజంను

అదుపుచేస్తాం: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సిటీ : నెల్లూరు జిల్లాలో రౌడీజం చేసేవారికి తాగిగిన విధంగా బుద్ధి చెప్పడం జరుతుందని హద్దు మిరితే దండన తప్పదని అన్నారు జిల్లా నూతన ఎస్పీ అజిత వేజండ్ల సోమవారం ఎస్పీ గాఆమె బాధ్యత లు చేపట్టారు.. తదుపరి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షనే ధ్యేయంగా పనిచేస్తామని జిల్లా శాంతి భద్రతల కు విఘతం కల్గిస్తే ఉపేక్షించేదే లేదని ముఖ్యంగా రౌడిజం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు... అలాగే యువత మత్తు పదార్థాల వ్యాసనాల కు అలవాటు కాకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ టీం ఏర్పాటు చేసిఉందని వారి తో సమాన్వయం చేసుకొని డ్రగ్స్‌ను అరికట్టెందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు...జిల్లా లో పెరుగుతున్న ఆర్థిక మోసాలు. సైబర్ నేరాలను నియాంత్రి చేందుకు సాంకేతిక పరిజ్ఞానం తో ముందుకెల్లి మోసాలు జరగకుండా అడ్డుకట్ట వేస్తామన్నారు... ఇక్కడ రాత్రి గస్తిచాలా ముఖ్యమైన అంశం అన్ని గస్తీ గట్టిగ ఉంటే చాలా వరకు నేరాలు అదుపులో కి వస్తాయన్నారు... పెట్రోలింగ్ వ్యవస్థ ను బలోపేతం చేస్తామన్నారు... ప్రజలు కు అందుబాటులో ఉంటానని తన ఫోన్ నెంబర్ కు కాల్ చేసి మాట్లావచ్చని ప్రజలు మీడియా అందరి సహకారం శాంతి భద్రతలు పరిరక్షి స్తామన్నారు.

జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డా. అజిత వేజెండ్ల

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా యస్.పి. గా శ్రీమతి డా.అజిత వేజెండ్ల,%శ్రూ%., గారు భాధ్యతలు స్వీకరించారు. సాదారణ బదిలీలలో భాగంగా వైజాగ్ డీసీపీ నుండి నెల్లూరు జిల్లాకు యస్.పి. గా విచ్చేశానుతను 2015 ఐ పి ఎస్ బ్యాచ్ ఆఫీసర్ నని, గత 10 సంవత్సరాలలో రంప చోడవరం ఏఎస్పిగా, రాజమండ్రి ఏఎస్పి గా, విశాఖపట్నం డీసీపీ గా, విజయవాడ డీసీపీ గా, పశ్చిమ గోదావరి ఎస్పీగా గ్రేహౌండ్స్ నందు, మంగళగిరి బెటాలియన్, అనంతపురం బెటాలియన్ లలో సేవలు అందించానని వెల్లడించారు. 24/7 అందుబాటులో ఉంటూ ప్రజల సహకారంతో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా పనిచేసి ట్రాఫిక్, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై ప్రధాన దృష్టిసారించి తదనుగుణంగా కార్యాచరణ రూపకల్పన చేస్తామన్నారు. నేటి ఆధునిక సమాజంలో మారుతున్న సాంకేతికతను బట్టి సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. మహిళలు బాలికల పట్ల జరుగుతున్న నేరాల నియంత్రణకు కృషి చేస్తామన్నారు. శక్తి టీం వ్యవస్థను బలోపేతం చేసి మహిళల పట్ల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించడంతోపాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీ షీటర్స్, నేర చరిత గల నేరస్థులపై నిరంతర ప్రత్యేక నిఘా. చట్టానికి ఎవరూ అతీతులు కారని, చట్టాలకు లోబడి ఉండాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈగల్ బృందం సమన్వయము చేసుకొని గాంజయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టుటకు తగిన చర్యలు.నేర నియంత్రణకు బీట్ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని వెల్లడి.పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకం మరింత పెంపొందించే విధంగా సమర్థవంతంగా సేవలు అందించేందుకు ప్రణాళికలు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విజిబుల్ పోలీసింగ్ ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరిస్తాం.కళాశాలలు, పాఠశాలల్లో శక్తి టీమ్స్, మహిళా పోలీసులు, మీడియా సహకారంతో పోక్సో వంటి చట్టాలు, శిక్షలు గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు..ప్రతి ఏరియాలో జరుగుతున్న నేరాలను తెలుసుకుని వాటి నియంత్రణకు చర్యలు చేపడతామని, ప్రజలందరికీ అండగా ఉంటూ ముందుకు వెళ్తామని వెల్లడి.సిబ్బంది సహకారమే నాకు బలం. పోలీసులు మరియు వారి కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తాం.జిల్లా పోలీసుల యందు వృత్తి నైపుణ్యత పెంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామని, కమ్యూనిటీ పోలీసింగ్ ను బలపరుస్తామని వెల్లడి.ప్రజలు, మీడియా మిత్రుల స్నేహపూర్వక సహకారం ఎంతో అవసరం..సమన్వయంతో ముందుకెల్దాంఅనంతరం అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) సౌజన్య సబ్ డివిజన్, సర్కిల్ పోలీసు అధికారులు, యస్.బి., డీసీఆర్బి, ఏ ఆర్, హెచ్జి, పోలీసు కార్యాలయ సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఓటు చోరీకి వ్యతిరేకంగా

కాంగ్రెస్ సంతకాల సేకరణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా సంతకాల సేకరణ భాగంగా ఆంధ్రప్రదేశ్ లో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఓట్ చోరీ కి వ్యతిరే కంగా సంతకాల సేకరణ ఉద్యమాన్ని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపు రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి సూచన మేరకు,ఈరోజు నుండి నెల్లూరులోని విఆర్సి కూడలి వద్ద ప్రారంభించినట్లు సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కె. సంజయ్ కుమార్ తెలిపారు. సంజయ్ మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా స్వామ్య విలువకు తిలోదకాలు ఇస్తూ, ప్రజా స్వామ్యాన్ని అవమానిస్తూ, ప్రజల ఓట్లను దోచుకొని మూడోసారి గద్దెనెక్కిందని, ఓటర్ల జాబితాలో

2లో

సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడండి:సిపిఐ

విశాలాంధ్ర-ఆత్మకూరు : సీజనల్ వ్యాధుల భారీ నుండి ప్రజలను కాపాడండి అని మున్సిపాలిటీ ఆర్ఐకి ఆత్మకూరు సిపిఐ ఆధ్వర్యంలో వినతపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వలన, విష జరాలు వచ్చి,ప్రజలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని,ఆ వ్యాధుల నివారణకై అన్ని వార్డుల యందు కాలువల్లో బ్లీచింగ్, క్లోరిన్ మరియు దోమల లార్వా ఉత్పత్తి కాకుండా గుళికలు,మందు స్ప్రేలతో కాలవలు అంతట కొట్టించి వ్యాధుల భారీ నుండి ప్రజలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి జంగం నాగరాజు, బెల్లంకొండ హాజరత్తయ్య, ఎన్ కొండయ్య, అంకమ్మ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బెంగాలీ రచయిత సౌమిత్రి చాటర్జీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండల కేంద్రంలోని గ్రంథాలయం లో సోమవారం ప్రముఖ బెంగాలీ రచయిత సౌమిత్రి చటర్జీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సౌమిత్రి చటర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం ఇంచార్జ్ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ అన్నదాత కార్డు పొందిన ప్రతి రైతుకు రూ. 5 ఐదు లక్షల బీమా

విశాలాంధ్ర-నెల్లూరు సీటీ : ఈ అన్నదాత కార్డు పొందిన ప్రతి రైతుకు 5 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుందని భీమా వర్తిస్తుందని న్యూ అస్పి రెంట్స్ సాఫ్ట్వేర్ కంపెనీ గుణిశేఖర్ తెలిపినట్లు ఆ సంస్థ సభ్యుడు సాయికుమార్ తెలిపారు. సోమవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ అన్నదాత కార్డు పొందిన రైతు కు ప్రమాద బీమా కింద రూ. 25 లక్షలు వర్తిస్తుందన్నారు. రైతు కిసాన్ కార్డుతో 500 రూపాయలు నుండి అంతకంటే ఎక్కువ కొనుగోలు చేస్తే 40 శాతం రాయితీ లభిస్తుందని చెప్పారు. అంతేకాకుండా రైతులకు కావాల్సిన మరెన్నో సదుపాయాలను ఈ అన్నదాత కార్డు ద్వారా సన్నా, చిన్న కారు రైతులందరూ రాష్ట్ర ఈ అన్నదాత పార్ట్నర్ ఆయుష్ ఇన్ఫో సర్వీసెస్ అధినేత మంచురి సోమశేఖర్ రావు సూచించినట్లు పేర్కొన్నారు. ఈ సేవలను నెల్లూరు జిల్లా రైతులు అన్ని అందించడానికి గుణశేఖర్ శెట్టి స్థాపించిన న్యూ అస్పీ రెంట్స్ సాఫ్ట్వేర్ కంపెనీ సంస్థను ఎన్నుకోవడం జరిగిందన్నారు. దేశానికి రైతే వెన్నుముక అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి పక్షపాతిగా ఎన్నో పథకాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పి ఎంసిసి - కిసాన్ ఆన్మోల్ క్యాంటీన్ కార్డు పథకం రైతుల సహాయ కేంద్రం ను రాష్ట్రం అంతటా నిర్వహించడానికి ఆయుష్ ఇన్ఫో సర్వీసెస్ సేవా శాఖ ద్వారా ఈ - అన్నదాత కార్డులను రైతులకు అందజేయడానికి ప్రభుత్వంతో భాగస్వామ్యం కావడం జరిగిందని చెప్పారు. ఈ సమావేశంలో గుణశేఖర్ శెట్టి, రాజేంద్ర, నారాయణమూర్తి, రామకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

సొసైటి చెర్మన్‌ను కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-రాపూరు:మాదవాయ పాళెం సొసైటి చెర్మన్ ఏలేశ్వరం రామచంద్ర నాయుడు ను డి. వడ్డి పల్లి కి చెందిన సీనియర్ తెలుగు దేశం నాయకులు చింతమాను పెంచలయ్య గ్రామం లోని తెలుగు దేశం నాయకులు కార్యకర్తలతో సొసైటి చెర్మన్ ఏలేశ్వరం రామచం ద్ర నాయుడును వారి స్వగ్రామం అయిన వేల్లంపల్లి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో పుష్ప గుచ్చంలు అందజెసి సన్మానించిన శుభాకాంక్షలు తెలియజెసారు. వీరితో పాటు చింత మాను చిన్ని,కోటీశ్వరావు. గుంజిచెంచయ్య చింతమాను గోపాల్, చినబాబు, ఓబయ్య, బత్తులరమణయ్య, బత్తుల శంకరయ్య,కల్లు నాగరాజు,రాజేష్, చెంచు రాజు ,ఓబులు,రమషే, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా బ్లడ్ క్యాంప్

విశాలాంధ్ర-కావలి: కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ డే పురస్కరించుకొని బ్లడ్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ (ఈ ఈ)ఖాన్, ఎలక్ట్రికల్ (ఏఈ)నాగార్జున, (ఇరిగేషన్ ఏఈ) విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఇంజనీరింగ్ డే సందర్భంగా ఈ ముగ్గురు ఇంజనీర్లని కళాశాల యాజమాన్యం వారిని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి వాళ్ళ మాట్లాడుతూ ప్రతి దేశాభివృద్ధిలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారు.సివిల్ మెకానికల్ ఇంజినీర్లు అనే తేడా లేకుండా. మౌలిక సదుపాయాల కల్పనకు వెన్నెముకగా నిలుస్తారు. మనం నివసించే భవనాలు, ఉపయోగించే కంప్యూటర్లు, టీవీలు, స్మార్ట్‌ఫోన్లు ఇలా ఒక్కటేంటి ప్రతిదాని వెనుక ఇంజినీర్ల హస్తం తప్పకుండా ఉంటుంది. అలాంటి ఇంజినీర్లలో ప్రముఖులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య . ఈయన జయంతి సందర్భంగా సెప్టెంబర్ 15వ తేదీన భారతదేశంలో నేషనల్ ఇంజినీర్స్ డే జరుపుకుంటారు. ఈ సందర్భంగా డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా సెప్టెంబర్ 15న దేశవ్యాప్తంగా ఇంజినీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి అనే నినాదంతో రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడుతుందిఎక్కువగా బరువు పెరిగినట్లయితే, రక్తదానం చేయడం ద్వారా బరువును కోల్పోవచ్చు. దీనితో పాటు రక్తదానం చేయడం వల్ల సత్తువ కూడా పెరుగుతుంది. ఏదైనా ఆరోగ్య ప్రమాదాన్ని నివారించడానికి రక్తదానం చేసే ముందు వైద్యుడిని సంప్రదించడం అవసరం.రోగనిరోధక శక్తిని పెంచుతుంది రక్తదానం చేయడం వల్ల మొత్తం శారీరక ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. రక్తదానం చేసినప్పుడు, ఎర్ర రక్త కణాలకు ఉత్పత్తి చేసే ప్లీహము సరికొత్త శక్తితో పనిచేయడం ప్రారంభిస్తుంది. రక్త ప్లాస్మా మన రోగనిరోధక కణాలైన ల్యూకోసైట్‌లను కూడా పెంచుతుంది. ఇవి చాలా తీవ్రమైన వ్యాధుల నుండి మనలను రక్షిస్తాయి. ఈ కార్యక్రమంలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్ నాయుడు , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు , డిప్లమా కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్ రమణయ్య , కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ , అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ విధానంపై స్టాంప్ వెండర్స్ ధర్నా

విశాలాంధ్ర-కావలి: ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన రిజిస్ట్రేషన్ 2.0 విధానాన్ని వ్యతిరేకిస్తూ కావలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట స్టాంప్ వెండర్స్, డాక్యుమెంట్ రైటర్స్ ధర్నా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ ధర్నాకు వీరు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టిన 2.0 విధానంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవ్వాలంటే ఆస్తిని కొనేవారు, అమ్మేవారు ఇద్దరి ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. అయితే, చాలా సందర్భాల్లో ఓటీపీ రాకపోవడంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయని, దీంతో ప్రజలతో పాటు స్టాంప్ వెండర్స్, డాక్యుమెంట్ రైటర్స్ కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఓటీపీ రాకపోవడం వల్ల రిజిస్ట్రేషన్ జరగక ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పాత పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టాంప్ వెండర్ అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్. నాగరాజు కుమార్, పి.డి.వి.ఎం. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో సదస్సు పోస్టర్లు విడుదల : ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నిరుద్యోగ సమస్యలపై ఈ నెల 17 న విజయవాడలో నిర్వహించనున్న నిరుద్యోగుల ఆవేదన సదస్సును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మున్న . కోవూరు పెళ్ళాకూరు కాలనీ సెంటర్లో పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి చెల్లించాలని అమరావతి ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించి అన్ని ప్రాంతాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు 70% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్ లెక్చరర్ టీచింగ్.నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు లైబ్రరీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లోనూ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు వాలంటీర్లను కొనసాగించటంతో పాటు విద్యార్హత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి అవకాశం కల్పించాలని. పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచితంగా మెటీరియల్ అందించాలనే డిమాండ్లతో ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా లోని యువత నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ సంతకాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి) అనేక అవకతవకలకు పాల్పడి లేని ఓట్లను ఉన్నట్టుగా చూపించి, ఉన్న ఓట్లను తొలగించి బిజెపి ఓట్ చోరీ కి పాల్పడిందని, నిజమైన ఓటర్లు అనగా ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు తమ ఓటును హక్కుగా పొందాలనేది కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఎన్నికల సంఘం పారదర్శకంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన అవసరాన్ని గత రెండు నెలలుగా కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నా ,ఎటువంటి మార్పు ప్రభుత్వం లో రాలేదని తెలిపారు. అందుకోసం ఓట్ చోరీ పై కాంగ్రెస్ పార్టీ సంతకాల సేకరణ ఉద్యమాన్ని సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిందని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఫోటోలతో కూడిన స్పష్టమైన ఓటర్ల జాబితా ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో మార్పు లు చేర్పులు బహిరంగపరచాలని, తొలగించిన ఓట్లు లో తప్పులు దొర్లితే పటిష్టమైన ఫిర్యాదులు వ్యవస్థ అందుబాటులో ఉంచాలని, చివరి నిమిషంలో ఓట్ల చేర్పులు, తొలగింపు చర్యలను నివారించాలని, ఉద్దేశపూర్వకంగా ఓట్ల తొలగింపు పాల్పడిన అధికారులు ఏజెంట్ల పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసినట్లు తెలిపారు. తదనంతరం ప్రజల వద్ద నుండి సంతకాలు సేకరణ వి ఆర్ సి కూడలి వద్ద చేపట్టి,కరపత్రాలు పంచిపెట్టారు.. కార్యక్రమంలో సిటీ జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ సుధీర్, రూరల్ మల్లికార్జున్ రెడ్డి, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

SBFC **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : యూనిట్‌సం: 103, 1వ అంతస్తు, సిఅండి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, సిటీఎస్ సం.95ఎ, 127, అంధేరి కుర్లా రోడ్, చాకాల గ్రామం, అంధేరి(ఇ),ముంబై-400059 (టెలిఫోన్ : +91 22 67875300), ఫ్యాక్స్: +91 22 67875334 (WWW.SBFC.COM) కార్పొరేట్‌గుర్తింపుసంఖ్య:యు67190ఎంహెచ్2008పిటీసి178270

బహిరంగ ప్రకటన

దిగువ పేర్కొన్న బ్రాంచ్ చిరునామా వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా **తేదీ: 23 సెప్టెంబరు, 2025 -ఉదయం 10.30 గంటలకు కింది బ్రాంచ్ చిరునామాలో** వేలం వేయబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయడమైనది. వేలం వేయబడు బంగారు ఆభరణాలు, బకాయిలు చెల్లించుటలో విఫలమైన మా యొక్క వేర్వేరు ఖాతాదారుల లోన్ ఎకౌంట్లకు చెందినవి. ఈ రుణగ్రహీతలకు మా నుంచి వేలం నోటీసులు సక్రమంగా జారీ చేయబడినవి. వేలానికి పెట్టిన బంగారు ఆభరణాలు...ఈ కింద పేర్కొన్న బ్రాంచి వివరాలతో పాటు వేర్వేరు ఖాతాదారుల కస్టమర్ ఐడీతో అనుసంధానమై ఉన్న అన్ని ఎకౌంట్లకు చెందినవి.

నెల్లూరు బ్రాంచ్ చిరునామా: ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నం: **16-2-561**, శంకర అగ్రహారం, ఇందిరా భవన్ రోడ్, కొత్తహాల్ దగ్గర, బ్యాంక్‌ఆఫ్ బరోడా ఎదుట, ధనలక్ష్మి బ్యాంక్ పైన, నెల్లూరు జిల్లా, పిన్‌కోడ్: **524001**, నెల్లూరు. AP00695150,AP00695171

మరిన్ని వివరాల కొరకు, దయచేసి ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క సంప్రదించు నంబరు(లు) : **18001028012** నందు సంప్రదించగలరు. (వేలం వేయబడు ఖాతాల సంఖ్యలు మార్చుటకు & ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండానే వేలాన్ని వాయిదా/రద్దు చేయుటకు ఎస్‌బీఎఫ్‌సీ ఫైనాన్స్ లిమిటెడ్ హక్కు కలిగియున్నది.)

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రెండుశాతం వల్ల ఇబ్బందులు

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కారణంగా టెక్నికల్ సమస్యలు ఎదురవుతున్నాయని అందువల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆస్తులు కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని అలాగే సమయం కూడా ఎక్కువ తీసుకోవడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అవుతుందని వెంటనే దానిని తొలగించాలని డాక్యుమెంట్ రైటర్లు సోమవారం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్లు మాట్లాడుతూ డాక్యుమెంట్ రైటర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పబ్లిక్ డేటా ఇంటిలో జరిగే తప్పులను సబరిస్ట్రారు పరిధిలో సవరించే అవకాశం గతంలో ఉండేదన్నారు. ప్రస్తుతం టు. ఓ సాఫ్ట్వేర్ కారణంగా ఆ అవకాశం లేకుండా పోయిందన్నారు చిన్న పొరపాటు జరిగిన ఆ ప్రక్రియను మళ్ళీ ప్రారంభం నుండి చేయవలసి వస్తుందని అందువల్ల రిజిస్ట్రేషన్ జాప్యం అవుతుందన్నారు. అలాగే ఆస్తులు కొనుగోలుదారులు అమ్ముకొని దారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేటప్పుడు పలుమార్లు ఓటీపీలు చెప్పాల్సి వస్తుందని ఓటీపీలు రావడం ఆలస్యం అయితే సదరు రిజిస్ట్రేషన్ నిలిపి ఇవ్వాల్సి వస్తుందని అందువల్ల కక్షిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా విక్రయ పత్రమునకు, అగ్రిమెంట్ కం జనరల్ పవర్ అటార్నీ ద్వారా జరిగే తదుపరి దస్తావేజులకు ప్రిన్సిపుల్ ఆధార ఓటిపి అవసరం లేకుండా ఏజెంట్ ఆధారు ఓటిపి తో రిజిస్ట్రేషన్ సజావుగా జరిగే ప్రక్రియ కల్పించాలన్నారు. ప్రైవేట్ అటెండెన్స్ వ్యవసాయ తిరిగి పునరుద్ధరించాలని మార్టిగేజ్, చెల్లు రసీదులు, సంబంధిత అధికారులకు చేరే ఓటీపీలు ను తీసివేయాలన్నారు. ఆన్లైన్ ద్వారా చెల్లించే రిజిస్ట్రేషన్ చలనాలు రాష్ట్రంలో ఏ సబరిస్ట్రారు వారి కార్యాలయం లో చెల్లుబాటు అయ్యే విసులుకోటయ్యే విధంగా అవకాశం కల్పించాలన్నారు. ప్రజలు స్టాంపులు కొనుగోలు సమయంలో ఓటీపీలు చాలా ఇబ్బందులు పడుతున్నారని పై సమస్యలను అన్నింటిని పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం సబ్ రిజిస్టార్కు వినతి పత్రం అందజేశారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: రాష్ట్రంలో విద్యుత్తు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ మండలంలోని బ్రహ్మదేవం వద్ద ఉన్న 132. 133 విద్యుత్ సబ్స్టేషన్ల పరిధిలోని ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సోమవారం జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా విద్యుత్ ఏ ఈ అక్బర్ తొలుత ఉద్యోగులకు జాతీయ యూనిస్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో విద్యుత్తు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రాష్ట్రవ్యాప్తంగా తమ ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నారు అన్నారు. అందులో భాగంగానే తాము కూడా ఈ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, లేదా వారికి ప్రభుత్వమే నేరుగా డైరెక్ట్ పేమెంట్ చేయాలని, విద్యుత్తు ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించాలంటూ తాము ఈ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు మురళీకృష్ణ, సుబ్రహ్మణ్యం, జేఈ. స్వాతి, ఎల్ ఎం లు. రాజగోపాల్, ఏడుకొండలు, రఫీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం: ఎంపీడీఓ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: బుధవారం మధ్యాహ్నం మండల కేంద్రమైన వలేటివారిపాలెం మండలప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పొనుగోటి మౌనిక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుం దని ఎంపీడీఓ నరేంద్ర దేవ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావే శంనకు జడ్పీటిసి సభ్యులు, ఎంపీటీసీలు సర్పంచులు, శాశ్విత ఆహ్వానితులు, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని తెలియజేశారు. సమావేశమునకు వచ్చే అధికారులు తమయొక్క శాఖల పూర్తి స్థాయి ప్రగతి నివేదికలతో హాజరు కావాలని తెలియజేశారు.

భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ముత్తుకూరు: ప్రైమ్ మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముత్తుకూరు లోని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ బాలికలరెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థినులకు నేల ఆరోగ్యం, భూసార పరీక్షలు ఆవశ్యకత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ మారుతీ దేవి మాట్లాడుతూ నేల ఆరోగ్యం, నేలలో లభించే పోషకాలు గురించి, నేల కలుషితానికి కారణాలను గురించి, పిల్లల్లకు అవగాహన కలిగి, భుసార పరిరక్షణ మీద ఆసక్తి వచ్చేలాగా వివరించడం జరిగింది. భూసార పరీక్ష కేంద్రం ఏ ఓ. నిర్మల భూ సార పరీక్షల ప్రాధాన్యతను గురించి, భూసార పరీక్ష కొరకు పొలంలో మట్టిని ఏ విధంగా సేకరించాలో వివరించి పక్కనే ఉన్న భూమిలో నమూనా సేకరణను ప్రయోగత్మకంగా చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొన్నారు.అనంతరం మండల వ్యవసాయాదికారిణి జ్యోత్స్న రాణి యూరియా , రసాయనిక ఎరువులు అధిక మొతాదులో వాడడం వలన నేల సారం ఏ విధంగా దెబ్బతింటుందో వివరించి ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువులు ఉపయోగించి నేల సారాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్ సుజాత , వ్యవసాయ విస్తరణాధికారి దేవరాజ్ , సామాన్య శాస్త్ర ఉపాధ్యాయురాలు భువనేశ్వరి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. అనంతరంమల్లూరు గ్రామంలో రైతులతో కార్యక్రమం నిర్వహించి భూసార పరిరక్షణ మీద అవగాహన కల్పించి యూరియా వంటి రసాయన ఎరువులు అధిక మొతాదులో వాడడం వలన కలిగే నష్టాలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జగదీష్ ముత్తుకూరు సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు వివేకానంద రెడ్డి,గ్రామ రైతులు మహేష్ రెడ్డి మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండు గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర-ముత్తుకూరు: రెండు గడ్డివాములు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన సంఘటన మండలంలోని వల్లూరు పంచాయతీ అచ్చన్న తోపులో సోమవారం జరిగింది. అచ్చన్న తోపుకు చెందిన నంద్యాల కృష్ణయ్య, నంద్యాల ఏడుకొండలు అన్నదమ్ములు ఇద్దరు ప్రధానంగా పాడిపై ఆధారపడి జీవిస్తారు. అందులో భాగంగానే తమ పశువులకు అవసరమైనటువంటి ఎందుకంటే సీజన్లో ఒక్కొక్కరు 50 ఎకరాల చొప్పున ఇద్దరు కలిపి మూడు లక్షల రూపాయలు విచ్చించి గడ్డి కొనుగోలు చేసి మామూలుగా ఏర్పాటు చేసుకున్న రు. అయితే ఈ గడ్డివాములో పక్కనే సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఉంది. సోమవారం 11 గంటల సమయంలో కాకి వచ్చి ఆ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న కరెంటు వైర్లపై వాలే క్రమంలో రెండు వైర్లకు తగిలింది దీంతో మంటలు చెలరేగి రవ్వలు పక్కనే ఉన్న గడ్డివాములపై పడ్డాయి. దీంతో ఒక్కసారిగా మంటలు ఎత్తుకున్నాయి. దానికి తోడు గాలి వేర్చడంతో మరింత మంటలు ఉదృతి బాగా పెరిగిపోయింది. చేసేది ఏమీ లేక అలాగే చూస్తూ ఉండిపోయారు. ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయడంతో నెల్లూరు నుండి వచ్చి ఫైర్ ఇంజన్ సాయంత్రం వరకు ఆర్పుతూనే ఉంది. కానీ పూర్తిస్థాయిలో సాయంత్రం వరకు మంటలు అదుపు కాలేదు. దీంతో బాధితులు ఇద్దరు తమ పశువుల కు ఏడాది ఎండు గడ్డి కూడా లేకుండా పోయిందని, ప్రభుత్వం అధికారులు తమను ఆదుకోవాలని వారు కోరారు.

యువత జాతికి ఆదర్శం:గోవిందు రంగయ్య మాదిగ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని సైదాదు పల్లి గ్రామ మాదిగ యువత మాదిగ జాతికి ఆదర్శమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య మాదిగ కొనియాడారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీ ఉద్య మానికి అండదండలను అందించి, ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన ప్రతి పోరాటంలో, మాదిగ జాతి ఆత్మ గౌరవం కోసం జరిగిన ప్రతి సభలో భాగస్వాములై జాతి అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ, వర్గీకరణ ఫలాలు అందుతున్న ఈ తరుణంలో ఇద్దరు మహనీయులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్ విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చి దిమ్మెలను ఏర్పాటు చేసుకున్న యువతను గోవింద రంగయ్య మాదిగ అభినందించారు.

ట్రాక్టర్ డ్రైవర్ భౌతిక కాయనికి నివాళులు

విశాలాంధ్ర-జలదంకి: ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన జలదంకి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ శ్రీ వర్ధన్ ఆదివారం రాత్రి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఉదయగిరి నియోజకవర్గ జనసేన పార్టీ పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు సోమవారం శ్రీ వర్ధన్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని తండ్రి శ్రీనివాసులు నాలుగు నెలల క్రితం చనిపోగా కుటుంబం ఇప్పుడిప్పుడే కోలుకుంటుంది. ఈ క్రమంలో ఇంటికి పెద్ద బిడ్డ అయిన శ్రీ వర్ధన్ మృతి చెందడం బాధాకరమైన విషయమని కొట్టే వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తన వంతు సాయంగా 5000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుని కుటుంబ పరిస్థితి చూసి చలించి పోయారు. ఇప్పటికీ పక్కా గృహం కూడా లేదా అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతమందికి పక్కా గృహాలు లేవో సమాచారం అందించాలని జనసేన పార్టీ నేతలకు సూచించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కూటమి నేతలు పేదలకు అన్ని విధాల వసతులు ఏర్పాటు చేసే విధంగా పనిచేస్తున్నారని, త్వరలోనే పక్కా గృహాలు ఇచ్చేందుకు కూటమి నేతలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ జనసేన నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, మండల పార్టీ అధ్యక్షులు తోట మురళి, జలదంకి సొసైటీ డైరెక్టర్ జానీ, మనోహర్,మహీధర్, మహేంద్ర, టిడిపి యువనేత వంశీ పాల్గొన్నారు.

పశువులకు టీకాల కార్యక్రమం.ఏడి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణకు టీకా కార్యక్రమం చేపట్టామని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎంతోటి చెన్నకేశవులు తెలిపారు. సోమవారం మండలకేంద్రం అయిన వలేటివారిపాలెంలో 7వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం. ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ సాదు. శ్రీలత హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'గాలికుంట టీకాలు పశువైద్యుల సలహా మేరకు 4నెలలు దాటిన దూడ లు నుండి అన్నిపశువులకు చేయించుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలోరేషన్ షాప్ డీలర్ కాకుమాను ఆంజనేయులు, పశువైద్య సిబ్బంది ఉప్పుటూరి కిరణ్, తిరున్, శ్రీలత, శరత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 17, 18వ తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-కందుకూరు :స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 17,18 వ తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ -2 కె. సుబ్బారెడ్డి సోమవారం తెలిపారు. అథ్లెటిక్స్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, యోగ, చెస్ (చదరంగం), బ్యాడ్మింటన్ విభాగాలలో పోటీలు జరపబడునని ఆయన తెలిపారు. 17న అథ్లెటిక్స్, 18న క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ హైస్కూల్స్, కెజిబివి, మోడల్ స్కూల్ మరియు ప్రభుత్వ గుర్తింపు పొందిన అన్ని పాఠశాలలోని అండర్-14, అండర్-17 కేటగిరీలలోని బాలురు మరియు బాలికలకు పోటీలు జరుగుతాయని తెలిపారు. పూర్తి వివరములకు మండల ఎస్జీఎఫ్ కోఆర్డినేటర్ ఎం నరసింహం, ఫోన్ నెంబర్- 9848061214 ను సంప్రదించాలని కోరారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

: ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- కందుకూరు : నియోజకవర్గంలోని 78,400 పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ఈనెల 15.వ తేదీ నుండి వచ్చే నెల 15. వరకు గాలికుంటు నివారణ టీకాలు ఉచితంగా పశుసంవర్ధక శాఖ వైద్యులు వేస్తారని, వీటిని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.సోమవారం ఆయన తన కార్యాలయంలో పశు సంవర్ధక శాఖ బాధ్యుల ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాలకు సంబంధించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు సంబంధించి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు 78,400 టీకా డోసులు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్, అసిస్టెంట్ డైరెక్టర్లు, జివి. చంద్రమోహన్, వి. చెన్నకేశవులు, కోవూరు పశువైద్యాధికారి డాక్టర్ వై. శ్రీకాంత్,డాక్టర్. ఎస్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాపూరు మండల స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మండల స్థాయిలో 67 వ క్రీడా పోటీలలో భాగంగా ఈ నెల 18 వ తేది,19 వతేదిలలో నిర్వహించడం జరుగుతుంది. 0-14, 0-17 రెండు విభాగాలతో ఈ పోటీలునిర్వహించ బడుతాయి. 1-14విభాగంలోపాల్గొ నదలచిన క్రీడాకారులు జనవరి 1, 2012 తర్వాత, 1-17 విభాగంలో పాల్గొ నదలచిన క్రీడాకారులు జనవరి 1, 2009 తర్వాత జన్మించి ఉండవలెను. ఈ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలలో పాల్గొనేవారు పి. రమేష్ (ఎస్ఏబి ఈ డి),జి హెచ్ ఎస్ ఆర్ఏపియుటి వారిని సంప్రదిం చగలరు. ఈ పోటీలలో మండలం లోని ప్రభుత్వ, ప్రవేట్, జిల్లా పరిష త్ మరియు అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవలసినదిగా తెలియజేయ డమైనది. రాపూరు మండల స్థాయి ఎస్ సి ఎస్ఏఫ్ క్రీడీ పోటీలను అం దరు విద్యార్థినే విద్యార్థులు మరి యు మండల వ్యాయామ ఉపాధ్యా యులు కలసి విజయవంతంచేయా లి, రాపూరు మండల విద్యాశాఖాధి కారులు శ్రీనివాసులు మరియు ఎస్ కె. జిలాని బాషాలను కోరారు. ఈ క్రీడా పోటీలు వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ, యోగా, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ మరియు అథ్లెటిక్స్ విభాగాల లో నిర్వహించబడు తాయని రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. అనిల్ తెలియజేశారు. వాలీబాల్, చెస్,ఖో-ఖో, షటిల్, యోగా, అథ్లెటి క్స్ ఆటలు పోటీలు ఈనెల 18 వ తేది జరుగు వేదిక వివరాలకుప్రభు త్వ ఉన్నత పాఠశాల (పిబిఏఎస్ ఏపిపి ఈడి)రాపూరు జిహెచ్ఎస్ రాపూరు ఫోన్ నెంబర్స్ 9440196 596, 8309797039, సంప్రదించాలన్నారు.

గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో

మండల స్థాయి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారిణి అనంతలక్ష్మి పేర్కొ న్నారు. 18 19 తేదీల్లో ఈ ఆటల పోటీలు నిర్వహిస్తామని ఈ క్రీడల్లో అండర్ - 14, అండర్-17 బాల బాలికలు పాల్గొనాలన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగ, క్యారమ్స్, అథ్లెటిక్స్ అంశాలలో క్రీడలు జరుగుతాయని, మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనేలా అందరూ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల కరస్పాండెంట్లు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్లు, మరియు వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని ,విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడానికి వచ్చేముందు రిజిస్ట్రేషన్ ఫామ్స్‌తో రావాలని ఆమె అన్నారు.

దేశం గర్వించదగ్గ ఇంజనీర్ విశ్వేశ్వరయ్య : నుడా చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:భారతదేశం గర్వించదగ్గ తొలితరం ఇంజనీర్ నిపుణుడు విశ్వేశ్వరయ్య అని నుడా చైర్మన్ కోటంరెడ్డి అన్నారు. నుడా ఆఫీసులో ఇంజనీర్లను కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఘనంగా సన్మానించారు. జలాశయాలే దేశ భవిష్యత్తు అని నమ్మిన వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఇప్పటి యువతరం ఇంజనీర్లకు ఆయన స్ఫూర్తి ప్రదాత అని వెల్లడించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నుడా కార్యాల యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం నుడా కార్యాలయంలో ఉన్న ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకులు ప్రకాశం జిల్లా బెస్తవారిపేట సమీపంలో ఉండే వారిని కోటంరెడ్డి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో ఇంజనీర్ల పాత్ర కీలకమని ఆయన కొనియాడారు. ప్రాజెక్టులు రోడ్ల నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర విశేషంగా ఉంటుందని వెల్లడించారు. పనిచేసే అధికారులు అంటే తనకు ఎంతో అభిమానం అని వారి కష్టం వల్లే సంస్థకు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు. నుడా లో నిధులు లేకపోవడంతో మంచి ఇంజనీర్లను పెట్టుకుని కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యలేక పోతున్నానని అయన అన్నారు. తొలిసారి నుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇంజినీర్లతో కలిసి పని చేస్తే కొత్త కొత్త ఆలోచనలు వస్తాయన్నారు. నుడాలో మంచి ఇంజినీర్లు ఉన్నారని.. అందరం కలిసి మరింత అభివృద్ధి చేద్దామని అయన తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ఇంజనీర్లు మరింత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు చంద్రయ్య, బాలకోటేహ,ఆలంపటి పెంచిల్ రెడ్డి, మాధురి,నితీష్, తదితరులు ఉన్నారు.

మద్యం దుకాణం తొలగించాలని ఆర్డీవో కి వినతి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలో రామ్మూర్తి పేట, పుల్లారెడ్డి నగర్ మధ్యలో మద్యం దుకాణం నిర్వహిం చడం నిరసనగా టిడిపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు కావలి ఆర్డిఓ కి సోమ వారం వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కాలేజీ, దేవాలయం మధ్యలో బ్రాందీ షాపులు నిర్వహించడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ఆర్డీవో సానికూలంగా స్పందించి సమస్య పరిష్కరణ కృషి చేస్తున్న హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

దర్గామిట్ట పోలీసు స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర- నెల్లూరు: స్టేషన్స్ పరిధిలో ఉన్న నేర మరియు శాంతి భద్రతల పరిస్థితులను పరిశీలించిన యస్.పిగత మూడు సంవత్సరాల కాలంలో క్రైమ్ ఏవిధంగా ఉందో రికార్డులను పరిశీలించి, తగిన ఆదేశాలు జారీ చేసారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ లు మరియు పాత నేరస్తులపై నిఘా పెంచాలన్నారు. క్రిమినల్ చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. హత్య, దోపిడీ, ఇతర తీవ్ర నేరాల కేసులలో ముద్దాయిలపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ఆదేశించారు. యాక్టివ్‌గా ఉన్న రౌడీ షీటర్స్‌పై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. చట్ట వ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ వ్యవస్థను ముమ్మరం చేయాలని, చైన్ స్నాచింగ్ నియంత్రణకు గట్టి ఆదేశాలు జారీ చేశారు. మిస్సింగ్, బాడీలీ అఫెన్స్, మర్డర్, అనుమానాస్పద మరణాలు, హత్యాయత్నాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలని దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ సమర్థవంతమైన సేవల ద్వారా జిల్లా పోలీస్‌శాఖకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలకు స్పందించి, వారికి భరోసా కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో రైటర్, అసిస్టెంట్ రైటర్ , కంప్యూటర్ ఆపరేటర్ , కోర్టు విధులు, సాధారణ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తమకు కేటాయించిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి.ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది చక్కని యూనిఫాం ధరించాలని, సమయ పాలన పాటించాలని, జవాబుదారీతనంగా విధులు నిర్వహించాలని ఆదేశాలు. పోలీస్ సిబ్బంది కేటాయించిన గ్రామాలు/వార్డులలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతల సమాచారాన్ని సేకరించి, ఎక్కడైనా ఏవైనా సున్నితమైన అంశాలు ఉంటే సదరు పోలీస్ స్టేషన్ అధికారి దృష్టికి తీసుకువచ్చి, వాటిని వేగంగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, లో ఏమైనా ఫైల్స్ పెండింగ్ ఉన్నాయా అని అడిగి, వెంటనే క్లియర్ చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణలు, నూతన ప్రణాళికలను అమలు చేస్తామని, ప్రతి వారం మెన్ గ్రీవెన్స్ ఉంటుందని, అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భ నలో జిల్లా యస్పితో పాటు టౌన్ డీఎస్పీ శ్రింధు ప్రియ, శ్రీనివాసరావు, దర్గామిట్ట రోశయ్య, ఎస్ బీ సీఐ -1 వెంకటేశ్వరరావు సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన చిలకపాటి

విశాలాంధ్ర-కందుకూరు : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమి తులైన కందుకూరు నియోజకవర్గానికి చెందిన చిలకపాటి మధుబాబు, శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా చిలకపాటి మధుబాబుకు అభినందనలు తెలియ జేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం కార్పొ రేషన్ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకో వాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. చిలకపాటి మధుబాబు మాట్లాడుతూ, తనకు విశ్వబ్రాహ్మణ డైరెక్టరుగా అవకాశం కల్పించడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలుపుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ఎమ్మెల్యే ఏ బాధ్యత అప్పజెప్పినా సమర్థంగా నిర్వహిస్తానని తెలియజే శారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకి కందుకూరు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులం దరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు మధిర మధు, మహర్షి శ్రీను, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, పతకమూరి వరప్ర సాద్, రావు రామకోటయ్య, పూజల వెంకట్రావు, పోలుగంగు కృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.